# ఎలగందల్ టైమ్స్

సంపుటి : 01
సంచిక : 246

ప్రతి అక్షరం ప్రజల కోసం..


## తీగల వంతెన, ఎల్ఎండీపైకి నో పర్మిషన్

- ఆ రెండుచోట్ల వేడుకలు నిషేధం
- సీపీ అభిషేక్ మొహంతి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం 6 నుండి జనవరి 1వ తేదీ సోమవారం ఉదయం 5 గంటల వరకు తీగలవంతెన, లోయర్ మానేరు డ్యాం కట్టపైకి అనుమతి లేదని.. అక్కడ వేడుకల నిర్వహించడాన్ని నిషేధించామని సీపీ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు ఇతర మార్గాల్లో వెళ్లాలని సూచించారు. రోడ్లమీద కూడా ఎటువంటి వేడుకలు నిర్వహించుటకు గానీ, డీజేల వినియోగం, బైక్ సైలెన్సర్లను మార్చి శబ్దకాలుష్యం చేస్తూ రోడ్లపై తిరగడం, ట్రిపుల్ రైడింగ్ చేయటం వంటి వాటికి అనుమతి లేదని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడినా, ముందస్తు అనుమతులు లేకుండా ప్రైవేట్ పార్టీలు నిర్వహించినా చట్ట వ్యతిరేకమని తెలిపారు. ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించడంతోపాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## 3 రోజులు



## 1,25,973 దరఖాస్తులు



| తేదీ | దరఖాస్తులు |
|---|---|
| 28 | 28,452 |
| 29 | 48,230 |
| 30 | 49,291 |

3

అభయహస్తంలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తోంది. కార్పొరేషన్, మున్సిపాలిటీలు, గ్రామాల్లో దరఖాస్తుల వరద కొనసాగుతోంది. శనివారం జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాలు, వార్డులు, డివిజన్లలో దరఖాస్తులు స్వీకరించగా యథావిధిగానే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల కోసం ఎక్కువ అర్జీలొచ్చాయి. మూడు రోజుల్లో 1,25,973 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈనెల 28న ప్రక్రియ ప్రారంభం కాగా.. నేడు, రేపు దరఖాస్తుల ప్రక్రియ నిలిచిపోనుంది. మళ్లీ మంగళవారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగనుంది. గత మూడు రోజులు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగగా.. ఇప్పటివరకు 146 గ్రామపంచాయతీలు, 135 మున్సిపల్ వార్డులు కవర్ చేశారు.

## ఎంపీ ఎలక్షన్ల కోసం కాంగ్రెస్ డ్రామా



8



## జమ్మికుంట మున్సిపల్‌లో హైటెన్షన్

2

23 మంది కౌన్సిలర్లు చైర్మన్ వైపేనంటూ కలెక్టర్‌కు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినతి

అవిశ్వాస తీర్మానాన్ని పరిగణలోకి తీసుకోవద్దని విజ్ఞప్తి

### చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానంలో హైడ్రామా

(జమ్మికుంట, ఎలగందల్ టైమ్స్)
జమ్మికుంట మున్సిపల్ రాజకీయాల్లో హైడ్రామా నడుస్తోంది. చైర్మన్ అవిశ్వాస తీర్మానంలో హైటెన్షన్ నెలకొంది. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం కోరుతూ శుక్రవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు, అవినీతిని సహించలేకే ఈ నిర్ణయం తీసుకున్నామని వారు అందులో పేర్కొన్నారు. బిల్లుల విషయంలోనూ పలురకాల అవకతవకలకు పాల్పడినట్లుగా తెలిపారు. అయితే.. అదంతా ఫేక్ ప్రచారమంటూ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు ఆరోపించారు. బిల్లుల కోసం కౌన్సిలర్ మల్లయ్య డ్రామాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మాన పత్రాన్ని కలెక్టర్‌కు ఇచ్చే క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎలాగోలా చివరకు వారంతా కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం అందించారు. నాటకీయ పరిణామాల మధ్య ప్రత్యేక వాహనంలో 19 మంది కౌన్సిలర్లు క్యాంపునకు తరలివెళ్లారు. తాజాగా.. శనివారం 23 మంది కౌన్సిలర్ చైర్మన్ వెంటే ఉన్నారని, అవిశ్వాస తీర్మానాన్ని కొట్టిపడేయాలని హుజూరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కలెక్టర్‌ను కలిశారు.

#### అటెంత మంది.. ఇటెంత మంది..?

నాటకీయ పరిణామాల మధ్య శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మల్లయ్య పలువురు కౌన్సిలర్లతో కలిసి కలెక్లర్‌కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందించారు. జమ్మికుంట మున్సిపాలిటీలో మొత్తంగా 30 వార్డులు ఉండగా.. 20 మంది కౌన్సిలర్లు తమ వెంట ఉన్నారని వారు విన్నవించారు. ఇదే క్రమంలో 19 మంది కౌన్సిలర్లు క్యాంపునకు తరలినట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే వారిలో నుంచి ఇద్దరు మళ్లీ చైర్మన్‌కు మద్దతు తెలిపినట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. 23 మంది కౌన్సిలర్లు చైర్మన్ వైపే ఉన్నారంటూ విన్నవించారు. దీంతో అసలు మల్లయ్య సైడ్ ఎంత మంది కౌన్సిలర్లు ఉన్నారు? క్యాంపులో ప్రస్తుతం ఎంత మంది ఉన్నారు? చైర్మన్ వైపు ఎంత మంది కౌన్సిలర్లు ఉన్నారు? అనేది క్లారిటీ లేకుండా ఉంది. మెజార్టీ సభ్యులు ఎటు వైపు నిలుస్తారా? అనే టెన్షన్ నెలకొంది.

# జమ్మికుంట మున్సిపల్‌లో హైటెన్షన్

- చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానంలో హైడ్రామా
- 23 మంది కౌన్సిలర్లు చైర్మన్ వైపేనంటూ కలెక్టర్‌కు పాడి కౌశిక్ రెడ్డి వినతి
- అవిశ్వాస తీర్మానాన్ని పరిగణలోకి తీసుకోవద్దని విజ్ఞప్తి



**(జమ్మికుంట, ఎలగందల్ టైమ్స్)**
జమ్మికుంట మున్సిపల్ రాజకీయాల్లో హైడ్రామా నడుస్తోంది. చైర్మన్ అవిశ్వాస తీర్మానంలో హైటెన్షన్ నెలకొంది. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం కోరుతూ శుక్రవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు, అవినీతిని సహించలేకే ఈ నిర్ణయం తీసుకున్నామని వారు అందులో పేర్కొన్నారు. బిల్లుల విషయంలోనూ పలురకాల అవకతకలకు పాల్పడినట్లుగా తెలిపారు. అయితే.. అదంతా ఫేక్ ప్రచారమంటూ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు ఆరోపించారు. బిల్లుల కోసం కౌన్సిలర్ మల్లయ్య డ్రామాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మాన పత్రాన్ని కలెక్టర్‌కు ఇచ్చే క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎలాగోలా చివరకు వారంతా కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం అందించారు. నాటకీయ పరిణామాల మధ్య ప్రత్యేక వాహనంలో 19 మంది కౌన్సిలర్లు క్యాంపునకు తరలివెళ్లారు. తాజాగా.. శనివారం 23 మంది కౌన్సిలర్ చైర్మన్ వెంటే ఉన్నారని, అవిశ్వాస తీర్మానాన్ని కొట్టిపడేయాలని హుజూరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కలెక్టర్‌ను కలిశారు.

**ఆ నోటీసును పరిగణలోకి తీసుకోవద్దు..**
కౌన్సిలర్లతో కలిసి కలెక్టరేట్‌కు వచ్చిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం ఇచ్చారు. శుక్రవారం ఇచ్చిన అవిశ్వాస తీర్మాన పత్రాన్ని పరిగణలోకి తీసుకోవద్దని కోరారు. మున్సిపల్ చైర్మన్ వైపే కౌన్సిలర్లు ఉన్నారంటూ తీర్మాన పత్రాన్ని ఆమెకు అందించారు. అలాగే.. పార్టీ తరపున విప్‌ను జారీ చేస్తూ లేఖను కూడా కలెక్టర్‌కు అందించారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసిన పొనగంటి మల్లయ్య కౌన్సిలర్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మున్సిపల్‌లో అసలు ఏం జరుగుతోందో తెలియక అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.

**అటెంత మంది.. ఇటెంత మంది..?**
నాటకీయ పరిణామాల మధ్య శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మల్లయ్య పలువురు కౌన్సిలర్లతో కలిసి కలెక్లర్‌కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందించారు. జమ్మికుంట మున్సిపాలిటీలో మొత్తంగా 30 వార్డులు ఉండగా.. 20 మంది కౌన్సిలర్లు తమ వెంట ఉన్నారని వారు విన్నవించారు. ఇదే క్రమంలో 19 మంది కౌన్సిలర్లు క్యాంపునకు తరలినట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే వారిలో నుంచి ఇద్దరు మళ్లీ చైర్మన్‌కు మద్దతు తెలిపినట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. 23 మంది కౌన్సిలర్లు చైర్మన్ వైపే ఉన్నారంటూ విన్నవించారు. దీంతో అసలు మల్లయ్య సైడ్ ఎంత మంది కౌన్సిలర్లు ఉన్నారు? క్యాంపులో ప్రస్తుతం ఎంత మంది ఉన్నారు? చైర్మన్ వైపు ఎంత మంది కౌన్సిలర్లు ఉన్నారు? అనేది క్లారిటీ లేకుండా ఉంది. చివరికి మెజార్టీ సభ్యులు ఎటు వైపు నిలుస్తారా? అనేది టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎవరి తీర్మానం ఆమోదం పొందుతుందో వేచి చూడాల్సిందే.

**మల్లయ్యను అనర్హుడిగా ప్రకటించాలి..**
ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మల్లయ్య తమ పార్టీకి చెందిన కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురిచేసి పోలీస్ ఎస్కార్ట్‌తో హైదరాబాద్ తరలించారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఇదేనా ప్రజా పాలన అని.. జమ్మికుంట ప్రజలు బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అయిన తనకు సైతం గౌరవం ఇవ్వడం లేదని... తమకు తెలియకుండా ప్రభుత్వ కార్యక్రమాలు చేస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రాత్రి 12 గంటలకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారని.. అధికారులు చాటుమాటుగా చెక్కులిచ్చి డబ్బులు అడుగుతున్నారని ఆరోపించారు. దొంగచాటుగా చెక్కులు పంపిణీ చేసిన తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని కోరారు. తులం బంగారం హామీ గురించి అడుగుతామని మమ్మల్ని పిలవకుండా చెక్కులు ఇచ్చారా నిలదీశారు. అలాగే.. బీఆర్ఎస్ పార్టీ బీ ఫామ్ మీద గెలిచిన కౌన్సిలర్ మల్లయ్య ఆ తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని.. ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. కాగా.. కౌన్సిలర్ సభ్యత్వాన్ని రద్దు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## మన్నంపల్లికి అయోధ్య రామయ్య అక్షింతలు

**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్:** అయోధ్య రామ మందిరం నుండి అక్షింతలు నుస్తులాపూర్ దేవాలయం నుండి మన్నంపల్లి గ్రామానికి తీసుకొచ్చారు. గ్రామంలోని గ్రామ ప్రజలు గ్రామ నాయకులు హనుమాన్ భక్తులు అయ్యప్ప భక్తులు కళాకారులు నాటక రంగం సభ్యులంతా రావడం జరిగింది మహిళా మణులతో మంగళహారలతో గ్రామంలో శోభ యాత్ర చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గొల్ల గణేష్, రావుల శ్రీనివాస్ గౌడ్, పొన్నం అనిల్ గౌడ్ కొయ్యల తిరుపతి గౌడ్ రావుల మల్లేశం గౌడ్ నాంపల్లి శంకర్ కందుకూరి నరేందర్ మహేందర్ ఈశ్వర చారి., పైడిపల్లి సంజీవ్ కొలిపక కిరణ్, అనగోని శ్రీనివాస్, కందుకూరి ఆనందచారి, గడ్డం సుగుణ శ్రీనివాస్ రెడ్డి, మారకుండా వెంకన్న, రమణ, మారకుండా లత గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయడం జరిగింది.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి..

- చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్



**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** నూతన సంవత్సర సందర్భంగా నిర్వహించే ఈవెంట్స్, ప్రైవేటు పార్టీలకు జనసమూహాలుగా ఏర్పడి నిర్వహించు ఎటువంటి కార్యక్రమాలకైనా కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా ముందస్తు అనుమతులు తప్పనిసరని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు. ఎవరైనా ఇటువంటి కార్యక్రమాలు గాని,పార్టీలు గాని, ముందస్తు అనుమతులు లేకుండా నిర్వహించిన, చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠినంగా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్, హెచ్చరించారు. పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి మండల యువకులు మద్యం మత్తులో ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడవద్దని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో ఇండ్లలోనే వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో మంచిదని మండల ప్రజలకు సూచించారు.

## నేడు ఆయకట్టుకు నీటి విడుదల

**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్:** లోయర్ మానేరు జలాశయం దిగువన ఆయకట్టుకు ఆదివారం సాయంత్రం నీటిని విడుదల చేయనున్నట్లు నీటిపారుదల శాఖ ఎస్ఈ శివకుమార్ తెలిపారు. ఎల్ఎండీ రిజర్వాయర్ హెడ్ రెగ్యులేటర్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ యాసంగి పంటకు నీటి విడుదలను ప్రారంబిస్తారమని ఆయన చెప్పారు. వారబంధీ ప్రకారం నీటి విడుదల ఉంటుందన్నారు. స్టేజ్ 1, స్జేట్ 2 వరకు నీటి విడుదల కొనసాగుతుందని, ఆయకట్టు రైతులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎల్ఎండీతోపాటు మిడ్ మానేరు రిజర్వాయర్ లో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు వేసుకుని పంటలను కాపాడుకోవాలని సూచించారు. మార్చి 31 వరకు నీటి విడుదల కొనసాగుతుందని తెలిపారు.

## ఉచితంగా ప్రజా పాలన ఫారాల అందజేత

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తు ఫారాలను 5వ డివిజన్ లో ఎంఐఎం నేత మహమ్మద్ ఖాజా మజ్హారొద్దీన్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజ్హారొద్దీన్ మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో 5వ డివిజన్ ప్రజల సౌకర్యార్థం అభయహస్తం దరఖాస్తు ఫారాలను దాదాపు 1500 కుటుంబాలకు ఉచితంగా అందించినట్లు తెలిపారు. ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడంతోపాటు సహకారాన్ని అందించామన్నారు. దరఖాస్తు చేయనటువంటి వారు తన ఇంటి వద్ద ఉచితంగా ఫారాలను పొందవచ్చని చెప్పారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని మూడు రోజుల నుండి తన నివాసం వద్ద ఉచితంగా దరఖాస్తు ఫారాలను ఐదో డివిజన్ ప్రజలకు అందిస్తున్నానని తెలిపారు.



# 3 రోజులు.. 1,25,973 దరఖాస్తులు..

- మూడో రోజూ ప్రజా పాలనకు అర్జీల వరద
- ఐదు గ్యారెంటీలకూ అపూర్వ స్పందన
- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారుల చర్యలు
- నేడు, రేపు దరఖాస్తుల స్వీకరణ బంద్
- ఫామ్ నింపడంలో కొనసాగుతున్న కన్ఫ్యూజన్

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**



అభయహస్తంలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తోంది. కార్పొరేషన్, మున్సిపాలిటీలు, గ్రామాల్లో దరఖాస్తుల వరద కొనసాగుతోంది. శనివారం జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాలు, వార్డులు, డివిజన్లలో దరఖాస్తులు స్వీకరించగా యథావిధిగానే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల కోసం ఎక్కువ అర్జీలొచ్చాయి. మూడు రోజుల్లో 1,25,973 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈనెల 28న ప్రక్రియ ప్రారంభం కాగా.. నేడు, రేపు దరఖాస్తుల ప్రక్రియ నిలిచిపోనుంది. మళ్లీ మంగళవారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగనుంది. గత మూడు రోజులు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగగా.. ఇప్పటివరకు 146 గ్రామపంచాయతీలు, 135 మున్సిపల్ వార్డులు కవర్ చేశారు.

**రేషన్ కార్డు లేకున్నా..**

ఆరు గ్యారెంటీల పథకాలకు లబ్ధి పొందాలంటే ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డును ప్రాతిపదికన తీసుకుంది. అయితే.. గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో తెల్లరేషన్ కార్డులు ఇవ్వలేదు. దీంతో చాలా జంటలకు కార్డులు లేవు. దీంతో వారంతా తెల్లకాగితంపై దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారు. రేషన్ కార్డు లేకున్నా సంబంధిత పథకాలకు దరఖాస్తులను తీసుకోవడంతోపాటు కార్డు కోసం వేరుగా తెల్ల కాగితంపై రాసిన వినతి పత్రాలను స్వీకరించారు. అయితే.. 5 గ్యారెంటీల ఫామ్ అందిస్తున్న వారికి అధికారులు రశీదులు అందిస్తుండగా.. తెల్ల కాగితంపై రాసి ఇచ్చిన వారికి ఎలాంటి రశీదు ఇవ్వడం లేదు. దీంతో అప్లికేషన్ ఇచ్చిన వారిలో ఆందోళన కనిపిస్తోంది. అటు మహాలక్ష్మి పథకం విషయంలోనూ అర్జీదారుల్లో కాస్త అయోమయం నెలకొంది. ఒక ఇంట్లో ఒకరి కంటే ఎక్కువ మంది మహిళలుంటే వారి పేర్లు ఒకే దరఖాస్తులో రాయాలా.. వేరు వేరు దరఖాస్తులు పెట్టుకోవాలో తెలియక సతమతం అవుతున్నారు. ఒకటి కంటే ఎక్కువ పథకాలను ఒకే కుటుంబంలో పొందాల్సి ఉంటే ఎవరి ఫొటో స్టిక్ చేయాలో కూడా తెలియని పరిస్థితి. అటు అధికారులు సైతం అర్జీదారుల అనుమానాలకు పూర్తిస్థాయిలో క్లారిటీ ఇవ్వలేకపోతున్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తుల నమోదు సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ 37వ డివిజన్ లో నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం 6 గ్యారంటీ కార్యక్రమం ద్వారా దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడంతో పాటు సహకారాన్ని అందించాలని సూచించారు. కేంద్రాల వద్ద వృద్ధులు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని, శామియాణలు,కూర్చీలు ఇతర మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆమె పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన మహిళలతో దరఖాస్తుల పంపిణీ, నమోదు మరియు వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ ఓడించండి

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటేష్




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** గడిచిన పదేళ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ ఓట్లు దండుకోవాలని చూస్తోందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటేష్ విమర్శించారు. కోతిరాంపూర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో గీట్ల ముకుంద రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్లీనరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. మోడీ అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు రోజురోజుకు పెంచుతూ పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చాక యువతను మోసం చేశారని, కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను, అదాని అంబానీ, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదని అమ్ముతున్నాడని అన్నారు. తెలంగాణ విభజన హామీలైన గిరిజన యూనివర్సిటీ, కాజిపేట్ రైల్వే కోచ్ హామీలను విస్మరించి తెలంగాణ ప్రజలను మోసం చేశారని అన్నారు. పెద్ద నోట్లను రద్దుచేసి, సంపన్నులకు సహకారం చేస్తూ, పేద,సామాన్య, మధ్యతరగతి ప్రజలు బ్యాంకుల ముందు నిలబెట్టారని, నల్లధనాన్ని బయటకు తెచ్చి పేదల బ్యాంకు ఖాతాలలో 15 లక్షల జమ చేస్తామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక దేశ సంపదను దోచుకున్నారని అన్నారు. ట్రస్టులు నిర్మించవలసిన రామాలయ నిర్మాణం, మోడీ నే నిర్మిస్తున్నట్టు, రాముని పేరిట రాజకీయం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చేస్తున్నారని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను దోచుకోవడానికి నల్ల చట్టాలు తెచ్చి ఢిల్లీ కేంద్రంలో 12 వందల మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని, నాలుగు లేబర్ కోడ్ లు, తెచ్చి కార్మిక వర్గాన్ని మరింత శ్రమ దోపిడి చేస్తున్నారని, ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను నెరవేర్చాలని, వందరోజుల పాటు తమ ప్రజా సంఘాలు ఓపికతో హామీల అమలుకు ప్రభుత్వానికి సహకరిస్తూనే,హామీలు నెరవేర్చకుంటే ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు. జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏం అభివృద్ధి సాధించాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, సుంకరి సంపత్, ఎడ్ల రమేష్, శీలం అశోక్, మక్కాపల్లి పూజ, నరేష్ పటేల్, నాయకులు కోనేటి నాగమణి, గజ్జల శ్రీకాంత్, మాతంగి శంకర్, తిప్పారపు సురేష్, రాయికంటి శ్రీనివాస్, బాసిర సంపత్ రావు, రాములు, కొప్పుల శంకర్, గుండేటి వాసుదేవ్, పున్నం రవి, పుల్లెల మల్లయ్య, జి.తిరుపతి, రమేష్, సాయి, వినీత, రోహిత్, రాజకుమారి, సాగర్, యాదగిరి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## పొలంపల్లిలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్:** రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్బర్ అన్నా రు. తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో సర్పంచ్ బొజ్జ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవానికి హాజరై మాట్లాడారు. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఉంటూ రాజ్యాంగం ద్వారా సక్రమించిన హక్కులను ప్రతి ఒక్కరూ పొందాలని సూచించారు. ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం సర్పంచ్ బొజ్జ తిరుపతి మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు ప్రజలంతా కలిసిమెలిసి ఉంటున్నారని, ఇదేవిధంగా ఉండాలని సూచించారు. అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పారునంది జలపతి మాట్లాడుతూ సమాజంలో కులాల పట్ల, వ్యక్తుల పట్ల ఆర్థిక అసమానతలు తొలగించడానికి, సమాజంలో అంటరానితనం అనేది లేకుండా నిర్మూలించడమే పౌర హక్కుల దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారి రమేష్, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దొబ్బల రాజవీరు, ఉపాధ్యక్షుడు కనకం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఖమ్మం కుమారస్వామి, గౌరవ అధ్యక్షుడు ఖమ్మం కృష్ణ, సభ్యులు పౌల్, తిరుపతి, దుర్గాప్రసాద్, మొగిలి, రాజయ్య, శివ, భూమయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్‌లో ఘనంగా న్యూఇయర్ సెలబ్రేషన్స్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని, వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహాన్ని అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్, టైనీటాట్స్ ప్రాంగణాల్లో వేడుకగా అల్ఫోర్స్ నయా కార్నివల్ పేరుతో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల కేరింతల మధ్య ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రణాళికబద్ధంగా విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి ప్రతిభను సృజనాత్మకతను వెలికితీయడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన అనిత ఓ అనితా, చెలియా... ఓ చెలియా, కళ్యాణం ఏమన్నది.., చిన్ని చిన్ని ఆశ.. తదితర సాంస్కృతిక కార్యక్రామాలు ఉత్సాహాన్ని నింపాయి. అదేవిధంగా వివిధ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.







# దళారులను నమ్మి మోసపోవద్దు

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ





**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్:** ప్రతీ గ్రామంలో అర్హులందరికీ ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అందజేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. అల్గునూర్‌లో శనివారం జరిగిన ప్రజా పాలనలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజా పాలన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించినా ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. అర్హులందరినీ ఎంపిక చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, దీని ద్వారా అధికారులే గ్రామానికి వచ్చి అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పథకాలను ఇప్పిస్తామని చెప్పే దళారులను నమ్మొద్దని, కాంగ్రెస్ నాయకులకే ఇస్తామని తాము చెప్పమని, అర్హులందరినీ తప్పకుండా అధికారులు గుర్తిస్తారని, ప్రతీ పేద కుటుంభానికి గ్యారంటీలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోనగిరి శ్రీనివాస్, కార్పొరేటర్ సల్ల శారద రవీందర్, తహసీల్దార్ కనుకయ్య, నాయకులు ఎస్ఎల్ గౌడ్, గోపు మల్లారెడ్డి, శ్రీగిరి రంగారావు, జాప ప్రశాంత రెడ్డి, కాల్వ మల్లేశం, అనోహర్, అశోక్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, కిషన్ రెడ్డి, తొర్తి అరవింద్, ఖాత కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

**విద్య, వైద్యానికి ప్రాధాన్యం**

తన నియోజకవర్గంలో ముఖ్యంగా విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అల్గునూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలను ఆయన సందర్శించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడుతూ టీచరుగా మారారు. పదో తరగతి విద్యార్థులతో బయో సైన్స్ సబ్జెక్టుపై పలు ప్రశ్నలు వేయగా సమాధానం రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోకి పేద విద్యార్థులు వస్తారని, వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో ఇంటర్, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు వేయగా విద్యార్థులు సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డితోపాటు ఉపాధ్యాయులను అభినందించారు.

**అర్హులకు ఇండ్ల స్థలాలు..**

అల్గునూర్‌లో అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్ కనుకయ్యను ఎమ్మెల్యే ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. 25 మందిలో 16 మందికి ఇచ్చామని, మిగతా తొమ్మిది మంది అర్హులు న్నారని, వారికి ఇచ్చేలా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక నాయకులు తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి తహశీల్దార్ కు సూచనలు చేశారు. ఖాళీ స్థలాన్ని అర్హులకు కేటాయించాలని, కుల సంఘాలకు ఇచ్చిన స్థలాలను సైతం మరోసారి పరిశీలించాలని తహశీల్దారికి తెలిపారు. నిరుపే దలకు తప్పకుండా తమ ప్రభుత్వం న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు. స్థలం అన్యాక్రాంతం కాకుండా సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని సూచించారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నదని.. ఇచ్చిన హామీ ప్రకారం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరు కాపు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్య దశరథం అన్నారు. నామినేటెడ్ పదవుల్లోనూ మున్నూరు కాపులకు సముచిత స్థానం కల్పించాలని, మంత్రి పదవి కేటాయించాలని కోరారు. ఆది శ్రీనివాస్‌కు ప్రభుత్వ విప్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మున్నూరు కాపులకు అధిక సీట్లు కేటాయించాలని కోరారు.






# టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య పిలుపునిచ్చారు. మంకమ్మతోట టీడీపీ కార్యాలయంలో పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఎన్టీ రామారావుకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొద్ది రోజులుగా స్మార్ట్ సిటీ పనులు పెండింగ్ లో ఉన్నాయని.. నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.












# ప్రజల వద్దకే పాలన

- **మంత్రి శ్రీధర్ బాబు**
- **భూపాలపల్లి జిల్లాలో పర్యటన**

**మంథని, ఎలగందల్ టైమ్స్:** ప్రజల వద్దకే పాలన తమ ప్రభుత్వం లక్ష్యమని.. అందుకే ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం ఆయన భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభయ హస్తం పథకానికి అందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న నమ్మకంతో ఎన్నికల్లో గెలిపించారని.. అదే నమ్మకంతో ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని చెప్పారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చామని, అదేవిధంగా ఆరోగ్య శ్రీ 2లక్షల నుండి 10లక్షల వరకు పెంచామని తెలిపారు. రానున్న కొద్ది రోజుల్లో మరో 2 గ్యారంటీలను అమలులోకి తీసుకొస్తామని తెలిపారు. ప్రజా పాలన విజయవంతం చేయడానికి అధికారులు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ బావేష్ మిశ్రా, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### కేసులు లేకుండా ప్రశాంత జీవనం

# గడపాలి

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** మనిషి జీవితం శాశ్వతం కాదని.. కేసులు, గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్ట్ సివిల్ జడ్జ్ శివరంజని సూచించారు. హుస్నాబాద్ కోర్టులో లోక్ అదాలత్ సందర్భంగా కక్షిదారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఆడవారి కంటే మొగవాళ్ల కేసులే ఎక్కువగా ఉంటున్నాయని, అందులో డ్రంక్ అండ్ డ్రైవ్, భూతగాదాలు, యాక్సిడెంట్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. పరిష్కరించుకోదగిన కేసుల కోసం కక్షిదారుల సౌకర్యార్థం అత్యున్నత న్యాయస్థానం ప్రతీ మూడు నెలలకోసారి లోక్ అదాలత్‌లను నిర్వహిస్తోందన్నారు. రాజీమార్గమే రాజా మార్గమని, ఇరువర్గాలు కూర్చొని మాట్లాడుకొని తగాదాలను పరిష్కరించుకుంటే అందరూ కలిసిమెలిసి సంతోషంగా జీవించవచ్చునన్నారు.



# భక్తులకు ఇబ్బంది లేకుండా బస్సులు పెంచాలి

### వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్‌లో విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ఎలగందల్ టైమ్స్:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి ఎక్కువ సంఖ్యలు భక్తులు వస్తున్నారని.. వారికి ఇబ్బందులు కలగకుండా బస్సుల సంఖ్య పెంచాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. శనివారం వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా ఎన్నికై మున్సిపల్ సాధారణ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆది శ్రీనివాస్ ను సభ్యులు సన్మానించారు. అనంతరం సమావేశంలో భాగంగా ఎజెండాలో పొందుపరిచిన అంశాలను పాలకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులతో చర్చించారు. అన్ని అంశాలను ఆమోదించినట్లు చైర్ పర్సన్ తెలిపారు. ప్రభుత్వ గ్యారెంటీలలో భాగంగా గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఫ్రీ విద్యుత్ అని ప్రకటించడంతో అద్దె ఇంట్లో నివసిస్తున్న ప్రజలకు కూడా 200 యూనిట్ల వరకు ఫ్రీగా అందించాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి విన్నవించారు వేములవాడ పట్టణ సమగ్ర అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం తరఫున ఎమ్మెల్యేకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ కమిషనర్ మహేశ్, డీఈ తిరుపతి, ఏఈ నరసింహాస్వామి, పాలకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వింధ్యావ్యాలీలో నూతన సంవత్సర వేడుకలు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ వింధ్యావ్యాలి ఉన్నత పాఠశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు కేరింతలు ,చప్పట్లు కొడుతూ ,పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఘనంగా 2023 సంవత్సరానికి వీడ్కోలు పలికి, 2024 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమాన్ని వింధ్య వ్యాలీ పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు కేక్ కట్ చేసి ప్రారంభించారు .అనంతరం నర్సరీ నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు వారివారి తరగతి గదుల్లో కేకులు కట్ చేసి స్నేహితులందరూ ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఆర్. లక్ష్మీ ప్రకాష్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం జీవితంలో జరిగిన చేదు అనుభవాల నుంచి పాఠాలను నేర్చుకొని నూతన సంవత్సరంలో విజయాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు .విద్యార్థులు తమతమ పాఠ్యాంశాలలో ప్రావీణ్యతను సాధించి ,విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ ఆర్ పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





## దరఖాస్తు కేంద్రాలను సందర్శించిన జడ్పీటీసీ రవీందర్

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** చిగురుమామిడి మండలం లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు స్వీకరి స్తున్న సెంటర్లను జడ్పీటీసీ గీకురు రవీందర్ పరిశీలించారు. చిన్న ముల్కనూర్ గ్రామంలో గ్రామసభ సందర్భంగా జడ్పీటీసీ హాజరై మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెం టీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిస్పక్షపాతంగా, పారదర్శకం గా చిత్తశుద్ధితో పనిజేస్తుందన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో పైరవీలకు తావు లేకుండా, సామాన్యులకు సైతం సంక్షేమ ఫలాలు అందేలా చూస్తారన్నా రు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నీతూ నీయాల్, ఎంపీడీవో మామిడాల నర్సయ్య, తహసీల్దార్ ఇప్ప నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, సర్పంచులు వెంకటరమణా రెడ్డి, ఎంపీటీసీ పెసరి జమున, నాయకులు చిటుమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్, పూల లచ్చిరెడ్డి, ఏవో రంజిత్ రెడ్డి, డీఈ రవిప్రసాద్, ఎంపీవో శ్రావణ్ కుమార్, పూదరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## శిశు గృహ నుండి శిశువు దత్తత

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశు గృహ నుండి 4 నెలల శిశువును దత్తతకు ఇచ్చారు. కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా హైదరాబాదుకు చెందిన దంపతులకు దత్తత ఇచ్చారు. ఈ కార్యక్రమం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను దత్తత తీసుకోవాలని ఇది చట్టబద్ధమైన ప్రక్రియ అని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, డీసీపీ ఓ శాంత, సిబ్బంది తిరుపతి, రాజేష్, రాజ్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ ధర్నా

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్ల జీవనోపాధి కోల్పోయారంటూ ఆటో డ్రైవర్లు ఆందోళనకు దిగారు. తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కరీంనగర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆటో డ్రైవర్ల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఆటో డ్రైవర్లు, ఓనర్లు జీవనోపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా ఆటో డ్రైవర్లు, ఓనర్లు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని జిల్లా బీఆర్టీయూ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 15 లక్షల ఆటోడ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు ఉచితాలు అందిస్తే వ్యతిరేకం కాదని.. ప్రభుత్వం పునరాలోచన చేసి తమను ఆదుకోవాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ఆటో డ్రైవర్ల స్థితిగతులపై అధ్యయనం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, సంపత్, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న రియల్టర్లు?

- అక్రమంగా మట్టి తరలింపు,
- పోలీసు స్టేషనుకు టిప్పర్ల తరలింపు

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతి సంపద ధ్వంసం చేస్తున్నారు. చిగురుమామిడి మండలంలో పలు గ్రామాల్లో ఉన్న గుట్టలను ఇసుక వంటి ప్రకృతి సంపదను ధ్వంసం చేస్తూ కొల్లగొడుతున్నారు. శనివారం సుందరగిరి గుట్ట మట్టిని మైనింగ్ అనుమతులు లేకుండా తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట, కొత్తపల్లికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లకు టిప్పర్ లారీలతో అక్రమంగా మట్టిని తరలిస్తుండగా గ్రామ ప్రజలు, రైతులు తహసీల్దార్ నరేందర్‌కు అందించారు. వెంటనే ఆయన పోలీసులకు చెప్పడంతో వారు అక్కడికి చేరుకున్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ లారీలను పోలీసు స్టేషనకు తరలించారు. సుందరగిరి వేంకటేశ్వర గుట్ట పరిసర ప్రాంతాల్లో తమకు పట్టా ఉందనే నెపంతో మట్టిని కొందరు కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

## చిగురుమామిడి తహసీల్దార్ ఇప్ప నరేందర్

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** ప్రభుత్వ పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని చిగురుమామిడి తహసీల్దార్ ఇప్ప నరేందర్ సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం కొండాపూర్‌ను తహసీల్దార్ సందర్శించారు. దరఖాస్తు కౌంటర్లలో ప్రజల నుంచి మండల అధికారులు అర్జీలను స్వీకరించారు. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం ప్రజలు భారీ ఎత్తున దరఖాస్తులు సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మామిడాల నర్సయ్య, సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వడియాల సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, మండల నాయకులు బోయిని వంశీకృష్ణ, గ్రామ నాయకులు మార్క రాజుకుమార్, మాతంగి సతీష్, బింగి రాజేంద్రప్రసాద్, వి.రవీందర్ రెడ్డి, పైడిపల్లి ప్రశాంత్, చీకుట్ల సదయ్య, ఎమ్.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల ఖర్చులపై నిర్ణయం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** పార్లమెంట్ ఎన్నికలు-2024 సందర్భంగా పోటీలో ఉండే అభ్యర్థుల ఖర్చులపై నిర్ణయాన్ని తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన జిల్లా స్థాయి రేట్ ఫిక్సేషన్ కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీ చేయనున్న రాజకీయ పార్టీలు, లేదా అభ్యర్థులు ఎన్నికలలో ఉపయోగించే ప్రచార సామగ్రి గానీ, ఫ్లెక్సీలు గానీ, వారు ఉపయోగించే వాహనాలు, సభలు సమావేశాలకు ఉపయోగించే సామగ్రి, వేదికలకు ఉపయోగించే టెంట్ మైక్ సెట్ తదితర వాటికి మార్కెట్ లో ఎంత ఖర్చు చేస్తారో చర్చ జరిపి నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, డిసిఓ రామనుజాచారి, బిజేపి పార్టీ ప్రతినిధి నాంపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మోహనచారి, యంఐయం పార్టీ ప్రతినిధి మెహమ్మద్ అబ్బాస్ సమి, సయ్యద్ బర్కత్ అలీ, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి కళ్యాడపు అగయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్టమ్ మిల్లింగ్ వేగవంతం చేయాలి

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లింగ్ జరిపి నిర్దిష్ట మేర కు ఎఫ్.సి.ఐ కు బియ్యం నిల్వలు చేరవేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. శనివారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్.చౌహన్ తో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సీ.ఎం.ఆర్ లక్ష్య సాధనపై సమీక్ష జరిపారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ, జిల్లాల వారీగా పెండింగ్ లో ఉన్న మిల్లింగ్ కోటా నిల్వలను ప్రస్తావిస్తూ, ఈ నెల 31 నాటితో ఎఫ్.సి.ఐ కి బియ్యం నిల్వలు చేరవేయాల్సిన గడువు పూర్తవుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత త్వరగా మిల్లింగ్ ను పూర్తి చేయించి బియ్యం నిల్వలు భారత ఆహార సంస్థకు చేరవేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఉప్పుడు బియ్యం నిల్వలు కోటాకు అనుగుణంగా అందించేలా చొరవ చూపాలన్నారు. ప్రతి రైస్ మిల్లులోనూ పూర్తి సామర్థ్యానికి అనుగుణంగా మిల్లింగ్ జరిపేలా చర్యలు తీసుకోవాలని. కోటాకు అనుగుణంగా మిల్లింగ్ చేసిన బియ్యం నిల్వలు భారత ఆహార సంస్థ గోడౌన్లకు చేరేలా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని హితవు పలికారు. అదేవిధంగా పీ.డీ.ఎస్ బియ్యం రీసైక్లింగ్ దందాను నిరోధించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద కుటుంబాలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని, అక్రమార్కులను గుర్తించి కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, పౌరసరఫరాల శాఖ అధికారి రజినీకాంత్, డీఎం సివిల్ సప్లై శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బ్లూబెల్స్‌లో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాల లో శనివారం ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించారు. నర్సరీ నుంచి 2వ తరగతి విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆవరణను రంగురంగుల బెలూన్లతో అలంకరించారు. ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కొంతమంది చిన్నారులు వివిధ రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ దుస్తులు ధరించారు. అదేవిధంగా రైతు, చంద్రయాన్-3, సరస్వతీదేవి, బ్లడ్, డాక్టర్, ఆర్మీ, లక్ష్మీదేవి వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## పోలీసు బదిలీల్లో

# సీపీ మార్క్

## లూప్ లైన్ వారికే ప్రాధాన్యత

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జిల్లాలో పలువురు పోలీసు అధికారులు బదిలీ అయ్యారు. బదిలీల్లో కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి తన మార్క్ చూపించారు. లూప్ లైన్‌లో ఉన్న పోలీసు అధికారులకు స్టేషన్ పోస్టింగులు ఇచ్చారు. జిల్లాలో ముగ్గురు సీఐలతోపాటు ఐదుగురు ఎస్సైల బదిలీలు జరిగాయి. కరీంనగర్ 1 టౌన్ సీఐ ఎం.రవి కుమార్, కరీంనగర్ 2 టౌన్ సీఐ రాంచందర్ రావు, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ.ఇంద్రసేనను బదిలీ చేశారు. వీరికి పోస్టింగ్‌లు ఇవ్వలేదు. కాగా.. సరిలాల్‌ను కరీంనగర్ 1 టౌన్‌కు, వెంకటేష్‌ను కరీంనగర్ 2 టౌన్‌కు బదిలీ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్ఎండీ, వీణవంక, రామడుగు ఎస్సైలైన ప్రమోద్ రెడ్డి, ఆసిఫ్ మహ్మద్, తిరుపతిలను వీఆర్‌కి బదిలీ చేశారు. ఎస్బీలో ఉన్న చేరాలును ఎల్ఎండీకి, టాస్క్‌ఫోర్స్‌లో ఉన్న వంశీకృష్ణను వీణవంకకు, కరీంనగర్ త్రీ టౌన్ ఎస్సై రమేష్‌ను రామడుగుకు బదిలీ చేస్తూ కరీంనగర్ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. రానున్న రోజుల్లో జిల్లా పోలీసుల్లో మరిన్ని బదిలీలు ఉంటాయని తెలుస్తోంది.

# ఎంపీ ఎలక్షన్ల కోసం కాంగ్రెస్ డ్రామా



- బీఆర్ఎస్ పథకాల పేరిట ప్రజలను మభ్యపెడితేనే ఇంటికి సాగనంపారు
- స్కీముల పేరిట మోసం చేయాలని చూస్తే కాంగ్రెస్‌కూ అదే గతి..
- ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేశ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి నేటికీ ఒక్కొక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటప్పుడు రేషన్ కార్డు ఆరు గ్యారంటీ పథకాలకు ఎలా ప్రామాణికం చేస్తారు? రేషన్ కార్డులు లేకుండా ఆరు గ్యారంటీలను ప్రజలకు ఇవ్వడం సాధ్యమవుతుందా.. సాధ్యం కాదా అనే విషయం కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. నామ్ కే వాస్తే దరఖాస్తులను స్వీకరించడం చూస్తుంటే ఇది కచ్చితంగా ఎంపీ ఎలక్షన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న డ్రామాగా కనిపిస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేశ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వాటిని మమ్మ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని.. అప్పులు, అవినీతి అంటూ పొద్దు గడపొద్దు అని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరిట ప్రజలను మభ్యపెట్టి, గోస పెట్టిందని, సంక్షేమ పథకాల అమలులో విఫలమైందని, ప్రజా ప్రతినిధులు మొదలుకొని అధికారుల వరకు ఇష్టానుసారంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఒంటెద్దు పోకడలతో పాలించిన బీఆర్ఎస్‌ను కడుపు మండిన ప్రజానీకం ఓడించి ఇంటికి సాగనంపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ అవినీతిపై పొద్దు గడపకుండా పాలనపై, ప్రజా సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు స్కీంల అమలు గందరగోళంగా ఉందని, నియమనిబంధనలు, విధివిధానాల్లో అనుమానాలు ఉన్నాయన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లపైనా నో క్లారిటీ..**

రైతు భరోసాపై క్లారిటీ లేదని.. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అంశాలపై క్లారిటీ లేదని గుగ్గిల్లపు రమేశ్ అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పేదలకు తొమ్మిది సంవత్సరాలుగా ఒక్క ఇల్లు కూడా రాలేదని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి ఇస్తామని గొప్పలు చెప్పి ప్రజల నుండి అప్లికేషన్లు తీసుకొని చేతులు దులుపుకుందన్నారు. గృహలక్ష్మి దరఖాస్తులన్నింటికీ మోక్షం కల్పించాలని, పేదలకు నివాస స్థలంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని, వాటిని పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ బిల్లుల కోసం గృహజ్యోతి పథకం ఏ విధంగా అమలు చేస్తారు? అద్దెకు ఉంటున్న వారి కుటుంబాలకు ఎలా వర్తింపచేస్తారో స్పష్టం చేయాలన్నారు. చేయూత పథకం ద్వారా అర్హులైన అందరికీ పెన్షన్లు అందించాలన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలపై జరగబోయే ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ హడావిడి చేస్తోందని, ప్రజలను అయోమయానికి గురిచేస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తే బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు.

**ఆరు స్కీంల అమలుకు బీజేపీ పోరాటం**

కాంగ్రెస్ పార్టీ ఆరు స్కీంలపై ప్రజల పక్షాన బీజేపీ నిరంతర పోరాటం చేస్తుందని, పేదలకు అండగా ఉంటామని రమేశ్ స్పష్టం చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా ప్రజలు నాలుగుసార్లు ఓటేసి గంగుల కమలాకర్‌ను గెలిపిస్తే ప్రజా పాలన కార్యక్రమంలో అందుబాటులో లేకపోవడం విచారకరమన్నారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి, వాళ్ల విజ్ఞప్తులు స్వీకరించి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే విదేశీ పర్యటనకు వెళ్లడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు అవసరం లేదా..? ఎమ్మెల్యేగా ఈ విషయంలో బాధ్యత లేదా..? నియోజకవర్గ ప్రజలు ఇలాంటి వ్యక్తిని గెలిపించుకోవడం దురదృష్టకరమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, కార్పొరేటర్ దురిశెట్టి అనూప్, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యుడు, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, గాజే రమేష్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్, బండ రమణారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, పాదం శివరాజ్, పొన్నాల రాము, తోట అనిల్, వాసు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం


**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** 80 కొత్త ఆర్టీసీ బస్సుల(30 ఎక్స్‌ప్రెస్, 30 రాజధాని ఏసీ, 20 లహరి స్లీపర్, సీటర్లు)ను శనివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. హైదరాబాద్ లోని డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో బస్సులను మంత్రి పొన్నం, సంస్థ ఎండీ సజ్జనార్, అధికారులతో కలిసి ప్రారంభించారు. త్వరలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు ఆర్టీసీకి అందుబాటులోకి రాబోతున్నన్నట్లు ఎండీ సజ్జనార్ వెల్లడించారు. వీటిలో హైదరాబాద్‌కు 500, జిల్లాలకు 500 బస్సులు కేటాయించనున్నట్లు వివరించారు.





## క్యాలెండర్ ఆవిష్కరణ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లా పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యం లో స్థానిక నేత బజార్ లో 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, యువజన సంఘం అధ్యక్షుడు గుడిమల్ల శ్రీకాంత్, వాసాల రమేష్, దూడం మల్లేశం, గడ్డం శ్రీరాములు, దూడం శ్రీనివాస్, అల్లభద్రయ్య, నందాల తిరుపతి, కోటేశ్వర్, లెక్కల వేణుగోపాల్, స్వర్గం నరసయ్య, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు. శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పద్మశాలి ఇంట్లో మన క్యాలెండర్ ఉండాలని కోరారు.




ఎలగందల్ టైమ్స్‌లో వార్తల కోసం ఈ నంబర్లలో సంప్రదించగలరు : 97054 44375, 93982 24202

EDITOR,PRINTER, PUBLISHER AND OWNED BY VONTELA KRISHNA, PRINTED AT M/S SAI VEERANJANEYA PRINTERS HNO.8-1-109,KATTARAMPUR,TOWN, MANDAL AND DIST KARIMNAGAR-505001.TELANGANA STATE. PUBLISHED AT HNO.5-6-416/1,KAPUWADA,MARUTHINAGAR, KARIMNAGAR-505001.TELANGANA STATE. EDITOR: VONTELA KRISHNA.9849731222, EMAIL I'D:KRISHNA.VONTELA@GMAIL.COM